# భేతాళుడి (చెప్పని) చివరి కథ

వియస్సెస్ కవిత



పట్టు వదలని విక్రమార్కుడు చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకొని ఎప్పటిలా ఈ రోజైనా భేతాళుడికి దొరక్కూడదనుకుంటూ మౌనంగా నడవ సాగాడు. మామూలుగానే కొంచెం దూరం నడిచిన తర్వాత, శవంలోని భేతాళుడు —

"రాజా! నీవు యుగ యుగాల నుంచి పడుతున్న అవస్థ చూస్తుంటే నీ మీద చాలా జాలి వేస్తోంది. మార్గాయాసం తెలీకుండా ఉండేందుకు గాను ఓ కప్పు కాఫీ సేవిద్దువుగాని రా!" అని విక్రమార్కుణ్ణి కోఠీలోని రాజ్‌మహల్ హోటల్లోకి లాక్కుపోయాడు.

ఓ పావుగంట సీటు కోసం వెతుక్కుని కూర్చున్న తర్వాత మరో అరగంటకు వచ్చిన సర్వర్‌కు భేతాళుడే రెండు కాఫీలకు ఆర్డరిచ్చాడు. (సారీ! విక్రమార్కుడు మాట్లాడ కూడదు గదా!) మరో గంటకు సర్వరిచ్చిన కప్పూసాసరు అందుకున్నాడై విక్రమార్కుడు భేతాళుని వైపు సూటిగా చూశాడు,

"సగం కప్పులోనూ, సగం సాసర్‌లోనూ ఉన్న యీ కాఫీలో దేన్ని తాగాలి?" అన్నటుగా ఉందా చూపు. అది గమనించిన భేతాళుడు చిన్నగా నవ్వాడు.

"దేంట్లోది తాగినా ఒకటే" అన్నట్టుగా ఉందా నవ్వు.

అయినా భేతాళుడు కప్పులోదే తాగడం చూసిన విక్రమార్కుడు తాను కూడా కప్పునే పరిగ్రహించి పెదవుల కానించి ఓ సిప్ చేశాడు.

ఉత్తర క్షణంలోనే కాఫీ డికాక్షన్‌లా నల్లగామాడి (రి)న విక్రమార్కుడి వదనాన్ని చూసి భేతాళుడు సానుభూతిగా, "రాజా! ద్రాక్షా సవంలో తేనె కలిపి తాగే నువ్వు యీనాడు యిలాంటి కాఫీ త్రాగవలసి రావటం నిజంగా యీ హోటల్ అదృష్టం! ఓ చిన్న సహాయం మాత్రం చేయగలను. కాఫీలో పంచదార ఉందో లేదో తెలీకుండా ఉండగలందులకు ఓ కథ చెప్తాను విను" అంటూ బోరు కొట్టడానికి ఉపక్రమించ బోయాడు

మళ్ళీ భేతాళుడికి దొరికిపోతానేమో అన్న తొందరలో కప్పులోని కాఫీతో బాటు సాసరులోది కూడా ఒక్క గుక్కలో తాగేసిన విక్రమార్కుడు, భేతాళుణ్ణి ఆగమన్నట్లు సైగ చేశాడు.

ఎప్పుడూ బుద్ధిగా కథ వినే విక్రమార్కుడు యిలా ఆపమనటం ఆశ్చర్యంగా తోచిన భేతాళుడు దాన్నించి తేరుకొనే లోగానే విక్రమార్కుడి ఓ చేయి భుజాన ఉన్న సంచీలోంచి ఓ టేప్ రికార్డర్ బయటకు తీయడం, రెండో చేయి దాన్ని 'ఆన్' చేయడం అతివేగంగా జరిగిపోయాయి.

"భేతాళా! నువ్వు చెప్పదల్చుకున్న కథేదో నాకూ తెలుసు! అయినా నువ్వు మర్చిపోకుండా ఉండేందుకు మరోసారి విను, చెప్తాను" అంటూ అందులోంచి విక్రమార్కు కంఠస్వరం వినిపించ సాగింది.

భేతాళుడు ఓ సిగరెట్ వెల్గించి కుతూహలంగా ఆలకించ సాగాడు.

* * *

ఓ పూర్వ కల్పంలోని ఓ మహా యుగంలో హిగిరాజుగారు బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ ఆకాశవాణి ప్రభాత ప్రసారం ఆలకిస్తున్నారు. హిగిరాజు గారంటే, హిమగిరి రాజుగారు! అయ్య

భారతదేశంలోని ఉత్తర ప్రాంతంలో ఓ భాగానికి ఆ రోజులో అధిపతి.

"ఆ.. కాశవాణి, వార్తలు ... చదువుతున్నది విశ్వకర్మ గత అయిదు రోజులుగా సాగుతున్న క్షీర సముద్ర మథనంలో పెద్ద ప్రతిష్టంభన ఏర్పడింది దీనికి కారణం మందర్ శైల్ డ్రిల్లింగ్ మెషిన్ బరువు ఎక్కువై లోపలికి కూరుకు పోవటం అని భావిస్తున్నారు అధికార పక్షం దేవతలు, ప్రతిపక్షం దైత్యులూ ఏర్పాటు చేసికొన్న ఈ సమావేశం బృహత్ పథకంలో కలిగిన ఈ ఆకస్మిక అంతరాయం తీవ్ర సంచలనం రేపింది శ్రీ శ్రీమన్నారాయణ్ గారి అధ్యక్షతన ఏర్పాటయిన ఏకసభ్య కమిటీ మరుకుగా దర్యాప్తు నిర్వహిస్తుందనీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయని, వైకుంఠం నుంచి మా ప్రత్యేక విలేఖరి శ్రీ నారద్ పంపిన కడపటి వార్తలు చూచిస్తున్నాయి.. సత్యలోకంలో..."

సావధానంగా వార్తలు వింటున్న హిగిరాజాగారు పార్వతి పిలుపుతో ఉలిక్కిపడి తన లోకంలోకి వచ్చారు.

"ఏమిటమ్మాయ్ ?" అసహనంగా ప్రశ్నించారు.

పార్వతి కొంచెం ముఖం చిన్నబుచ్చుకుని "ఏం లేదు నాన్నగారూ ! కబురేమయినా తెలిసిందేమోనని" అడిగిన పార్వతి వదనం చూసి రాజగారు బోల్డు బాధపడిపోయి—

"నువ్వేం దిగులుపడకమ్మా ! అల్లుణ్ణి వెండక్కుని రప్పించే భారం నాది ! నిన్ననే తుంబురావు వెళ్తుంటే కబురు పంపించాను కదా ! వస్తాడ్లే !" కూతుర్ని సముదాయించాడు పాపం హిగిరాజాగారు.

ఇంతలోనే ఓ భటుడు వచ్చి నారద్‌గారు వచ్చారని చెప్పటం ఆయన లోపలికి అడుగు పెట్టడం ఒకేసారి జరిగిపోయినాయి.

"నారాయణ! నారాయణ! బాగున్నారా రాజగారూ !" అంటూ పరామర్శించిన నారద్‌కు ఎదురేగి—

"నమశ్శివాయ ! నమశ్శివాయ ! దయచేయండి" అంటూ ఉచితాసనం చూపించారు రాజగారు.

"అమ్మలూ! నారద్‌గార్కి ఉపాహారం ఏర్పాటుచేయి తల్లీ!" కూతుర్ని ఆదేశించి నారదులవైపు తిరిగారు రాజగారు.

"కొంచెం ఆలస్యం అయినా ఫర్వాలేదు!" అనుజ్ఞ యిచ్చి నారదులవారు -

"రాజగారూ! తమరేదో పోగొట్టుకున్నట్టు అలా అశాంతిగా కన్పిస్తున్నారు..." ఆగి పోయాడు

"ఆ! అశాంతిగాక మరేమిటి?..." పరధ్యానంగా అని నాలిక్కొరుక్కున్నాడు రాజగారు

"ఫర్వాలేదు చెప్పండి" అభయమిచ్చి, నారదులవారు ఉపాహారానికి ఉపక్రమించారు

"-రేవాడినా! తిర్పేవాడినా! అని అనుకోకండి! ఏ పుటలో ఏ పాముంటుందో? జర్నలిస్టు దగ్గర ఏ వార్త దొరుకుతుందో!"

"అందుకేనయ్యా నేనూ భయపడేది!" ఆవేదన వెలిబుచ్చాడు రాజగారు.

"రాజాగారూ! మీకెందుకు! విషయం చెప్పండి చిటికలో తేలుస్తాను!" హామీ యిచ్చి ఓ గ్లాసుడు మంచినీళ్ళు త్రాగాడు నారద్

"అది కూడా ఆ ఆకాశవాణిలోకి ఎక్కించేస్తావేమో! కొంప మునుగుతుంది"

"వహ్వా హా!" చిన్నగా నవ్వి, "అదేమిటి రాజాగారూ! పోయినసారి మీ చేతులమీదే కదా ఉత్తమ విలేఖరి బహుమతి యిచ్చారు నాకు! ఇంకా ఏడాది కూడా కాలేదు అయినా నా వార్త తెస్తేడన్నా కొంపలు కాల్తాయా?" ఓమారు చుట్టూ చూసి "పోనీ ముంచాయా?"

"ఇంతకు మునుపు లేదనుకో! కానీ ఇవాళ ఆకాశవాణిలో నీ వార్తలు వింటుంటే కొంప మునిగేటే ఉంది!"

"హమ్మయ్య! వింతమాట!"

"ఎంత మాటైతే నేమిటి! ఈ బృహత్తర ప్రణాళికని ఆ శ్రీమన్నారాయణ్ నా దగ్గర శతకోటి వరహాలు లోన్ తీసుకొన్నాడు తెలుసా?" ఆందోళనతో అన్నాడు హిగిరాజా.

"ఆ!" ఆశ్చర్యంగా నోరు తెరిచాడు నారద్.

"అవును! అసలే మాది పర్వత దేశం! పంటలు పండవు గదా! ఏదో మా రాజ్యంలో నీటి గనులకు కొదవలేదు కాబట్టి వాటిని ఎగుమతి చేసుకొని ఆహార ధాన్యాల్ని దిగుమతి చేసుకుంటున్నాము ఉహూఁ! నీకు తెలిందేముంది! అదీగాక పొరుగున ఉన్న పెద్ద రాజ్యం! అంతర్జాతీయంగా చింతో పలుకుబడి ఉన్నవాడు! ఇంకా మా అల్లుడి తరపున ఏదో చుట్టరికం కూడా ఉంది గదా! ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని నేను ఆయన అడిగిన ధనం యిచ్చాను పోనీ అప్పగానే అనుకో! అప్పయినా ఈ క్షణ క్షణానికీ మారుతున్న పరిస్థితుల్లో ధనంపుట్టాలంటే ఎంత అవస్థగా ఉందో నీకు తెలిందేముంది? ఎకనమిక్స్‌లో పది పుస్తకాలు రాసినవాడివి! అసలు కుబేరవర్మ గారే మొండి చేయి చూపించారు! నాకు తప్పలేదనుకో!..." ఆగారు హిగిరాజాగారు.

"అంతేకాదు! ఏదో ఒడంబడిక ఉందని" నసిగాడు నారద్

"హార్నీ! వీడికేం తెలీదనుకున్నాను! అఖండుడు ఎవ్వరిస్తే విస్కీ బాటిల్స్ తాగామో చెప్పేస్తున్నాడు" అనుకొని ఆపలింపబోయి ఆగిపోయిన హిగిరాజాగార్ని నవ్వుతూ చూశాడు నారద్!

మళ్ళీ మొదలెట్టాడు రాజగారు

"ఒడంబడిక అంటే, వ్రాతకోతల్లో ఏం లేదనుకో! ఏదో లోపాయకారీగామాటల్లో..."

"అదేమిటి! మూడు రోజుల రహస్య శిఖరాగ్ర చర్చల్లో వ్రాత పూర్వక ఒప్పందం ఏదో కుదిరిందని ఆ శ్రీమన్నారాయణ్ పీయే విష్వక్సేన్ చెప్పాడే!"

"అన్నీ తెలుసు వీడికి! పైగా నాటకం! ఎంతైనా జర్నలిస్టు గదా!" లోలోపల అనవసరంగా తను బైట పడినందుకు చింతిస్తూ కోటి దొంతాములు పద్దు కున్నాడు రాజగారు.

"ఆఁ ఏదో చేసుకున్నాం అనుకో! అయినా అన్నీ కాన్ఫిడెన్షియల్‌గానే ఉంచమని ఆ నారాయణ అంటేనూ" కాసేపు నిశ్శబ్దమిలి "ఇంతకూ నా భయం ఏమిటంటే?..."

చెప్తున్న హిగిరాజాగార్ని ఆపి.

"ఆయన ఇతర రాజ్యాలకన్నా మీకు అమృతాన్ని ట్వంటీ పర్సెంట్ తక్కువరేటుకు సప్లై చేస్తానన్నాడు... ఐ మీన్ హామీ యిచ్చాడు అంతేగదా!" అన్నాడు నారద్ ది గ్రేట్ జర్నలిస్ట్ ఆఫ్ ఆకాశవాణి

"ఎంతైనా నీవు అవతలి పక్షానికి హితుడవే! కాకుంటే యీ విషయాన్ని... హమ్మ! హమ్మమ్మా!" లోపల కాసేపు ఆశ్చర్యపడి నారద్‌కు కొంచెం దగ్గరగా జరిగాడు.

"ఇంతకూ అసలు సంగతేమిటంటే..."

"ఇప్పుడు పాల సముద్రంలో అమృతం దొరుకుతుందా? దొరకదా? దొరికితే ఎంత? ఈ అగ్రిమెంట్ అమలవుతుందా? ఇదేగా మీ సందేహం!" తలాడించాడు హిగిరాజా.

"చెప్తాను విను!" బహుశ ఏకంచేసి "చెప్పేవాడికి వినేవాడు లోకువ" (ఇది దేవలోకంలోని సామెత) అన్నట్టు ప్రారంభించాడు. అసలు కథేమిటంటే – మన ఎస్. నారాయణ బ్రహ్మచారికదా! ఆయన్ని, ఆయన త్రిలోక నాయకత్వాన్ని చూసి ముచ్చట పడిపోయి సముద్రం గారు తన కూతురు లక్ష్మినిచ్చి వివాహం చేద్దామనుకున్నారు. అయితే అల్లుడికి తగిన కట్నం ఇవ్వాలంటే ఆయనకు స్తోమత లేకపోయింది! అసలే రాజ్యంలో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంది! అందునా మ యాభై శాతం లోటు బడ్జెట్! ఇంతలో ఈ మధ్య ఆయన దేశంలోని శాస్త్రవేత్తలు సహజ వనరుల కోసం లక్ష్మీదేవతల నాయకత్వంలో అన్వేషణ మొదలు పెట్టారు. అప్పుడే ఈ అమృతం గని మొదలైంది. అయితే దీన్ని అతి కాన్ఫిడెన్షియల్ గా ఉంచి లేబొరేటరీలో పరీక్షలు గట్రా చేసి, బుర్రలు పగుల గొట్టుకుని (ఎవరివి వారే) ఇది చాలా గొప్ప ఔషధ రాజమనీ, సంజీవిని కంటె గొప్పదని, దీన్ని సేవించినవాడు నిత్యయౌవనుడు, ఆకలి దప్పులు లేని వాడని తేల్చారు. కాని ..." క్షణం ఆగాడు నారద్

"ఆఁ! ఆఁ! తర్వాత!..." మరికొంచెం జరిగాడు హిగిరాజా–

"కాని దాన్ని వెలికి తీయాలంటే చాలా ఖర్చవుతుంది. భరించే స్తోమత తన ఖజానాకు లేదు. ఆయన ఉన్నత స్థాయిలో చర్చలు జరిపి చివరకు దీన్ని మన శ్రీమన్నారాయణ్ చేతిలో పెట్టాడు. గనిని పూర్తిగా భేదించి అమృతం బయటకు తీసి తనకు సగం ఇచ్చేటట్టు, మిగతా సగంతో తన కుమార్తె శ్రీలక్ష్మి నిచ్చి కట్టబెట్టేట్టు! ఇది దేవ రహస్యం. అయితే దీన్ని మొదట ఒప్పుకోక పోయినా ఆ పిల్ల లక్ష్మీదేవిని–బంగారు తల్లి గదా మరి! చూసే సరికి ఆ నారాయణ్ మనస్సు మారిపోయి ఇందుకు ఒప్పుకున్నాడు. తన దగ్గరా చాలినంత ధనం లేదు కాబోలు నీ దగ్గరకు..."

"అది సరేనయ్యా! మరి తన కొచ్చే అ సగంలో వాకెంత ఎక్స్ట్రా చేస్తాడు? ఆ ప్రతి పక్షులను కూడా కలుపుకున్నాడు మరి?"

"ఇది ఇంకో దేవ రహస్యం!..." కొలమానిక వలపు దృష్టి సారించాడు నారద్.

విషయం గ్రహించిన హిగిరాజా కేకేశాడు. "అమ్మాయ్ పారూ! ఇవ్వాళ నారద్ మన గెస్ట్ గా ఉంటారని చెప్పు అమ్మతో!"

చిర్నవ్వు విసిరి నారద్ తిరిగి ప్రారంభించాడు.

> **కార్లకి పెయింట్ వేసే మరమనుషులు!**
>
> ప్రయాణీకుల కార్ల తయారీలో రెండవస్థానం ఆక్రమిస్తున్న నిస్సాన్ మోటారు కంపెనీవారు కార్ల పెయింటింగ్ కు మర మనుషులను ప్రవేశపెడుతున్నారు కార్ల పరిశ్రమలో వెల్డింగ్, పెయింటింగ్ పనులు మానవులకు ప్రమాదకరం, అనారోగ్య హేతువు, అందువలన ఈ పనులకు మర మనుషులను వుపయోగించడం ప్రారంభించారు. నిస్సాన్ మోటార్సు, టొయోటో, అమెరికా లోని సెంట్రల్ మోటారు కార్పొరేషన్ వారు వెల్డింగ్ పనులకు పూర్తిగా ఇప్పటికీ మర మనుషులను వుపయోగిస్తున్నారు. నిస్సాన్ మోటారు కంపెనీవారు పెయింటింగ్ కు 36 మరమనుషులను ప్రవేశ పెడుతున్నారు.

"సముద్రంగారితో జరిగిన అగ్రిమెంటులో ఇంకా చాలా క్లాజులున్నాయి. అమృతంతో బాటుగా లభించే ఇతర వనరులేమున్నాసరే అవి నారాయణ్ కే చెందాలి! వాటిమీద ఆయనకు పూర్తి హక్కు ఉంటుంది. దొరికిన అమృతం శుద్ధి చేయటానికి అయ్యే ఖర్చు సముద్రంగారే భరించేటట్టు..."

"అది సరే..."

"అసలు విషయంలోకి వస్తున్నా! తొందరపడకండి! ఈ అగ్రిమెంట్ లోని నిబంధనలన్నీ ఏకపక్షంగా మార్చే అధికారం కూడా శ్రీమన్నారాయణ్ చేతిలోనే ఉంది మరి! కాబట్టి మీకేం భయంలేదు. మీకు రావాల్సిన భాగం వస్తుంది."

"ఎంత రాజకీయం!!!" నోరు తెర్చుకున్నాడు హిగిరాజు అప్పుడే కాని శ్రీమన్నారాయణ్ రాజకీయం అర్థం అయ్యేసరికి హిగిరాజా గార్కి చాలా టైం పట్టింది అది వేరేగంటే

అత్తవారింటికి సంక్రాంతికి వచ్చిన అల్లుడు పత పతకి అమాంతం జబ్బుచేసింది. ఏమిటంటే మరేమిలేదు. ఒళ్ళంతా తిమ్మిరు లెక్కడం! విపరీతంగా వణకడం! రాజవైద్యులెంత వైద్యం చేసినా అది తగ్గలేదు. వాళ్ళంతా చేతులు కట్టేసుకున్నారు. అప్పుడు ఇక్కడో విషయం చెప్పాలి. ఈ పరిస్థితికి ఆ శ్రీమన్నారాయణ్ ప్రాణమిత్రుడు బాహ్య శరీరాలు వేరేగాని అంతరంగా లొకటే నంటారు విరిగినవాళ్ళు. అందువల్ల శ్రీమన్నారాయణ్ కు కబురంపించాడు హిగిరాజగారు!

ఈ అర్జంట్ టెలిగ్రాం అందేసరికి ఆ నారాయణ్ పిచ్చి డైలమాలో ఉన్నాడు. మంధర షెల్ లోపలికి దిగబడిం తర్వాత కూర్మ యంత్రం రూపొందించి దాని సాయంతో మళ్ళీ డ్రిల్లింగ్ మొదలు పెట్టించాడు నారాయణ్. అప్పుడొక వింత జరిగింది. క్షీరసముద్రంలో వివిధరకాలైన నాచురల్ ప్రోడక్ట్స్ వచ్చే కల్పతరు జాతి మొక్కలు బయట పడ్డాయి. వాటన్నింటిని బయటకు చేరవేయించి స్వర్గంలోకి తరలించేడు. ఆ తర్వాత కామధేను జాతి జీవుల్ని బయటకు తోలించేడు. (ఇవి ఒక రకమైన జంతువు ల్లాంటివి, మన లవణ సముద్రాల్లో తిమింగలాల్లా! ఈ జాతి క్షీరదాల వల్లనే క్షీర సముద్రం ఏర్పడిందని ప్రతిపాదించి సముద్రంగారబ్బాయి చంద్రుడు ఆ తర్వాత డాక్టరేట్ పుచ్చుకున్నాడు.)

ఇక అమృతం వస్తుందను కుంటున్న చివరి క్షణాల్లో ఊహించరాని అద్భుతం జరిగింది. శతసహస్రార్క ప్రభాభాసమానమైన కాంతితో విపరీతమైన హీట్ రేడియేట్ చేస్తూ ఓ రకమైన గ్యాస్ బయటకు విరజిమ్మింది. డ్రిల్లింగ్ చేసే వాళ్లు ప్రభుత్వం ప్లస్ ప్రతిపక్షాల్లో చావగా మిగిలిన వాళ్ళు నారాయణ్ దగ్గరకు పోయి ఆ వైకుంఠ నాధునికి విషయం వివరించారు. ఆయన వెంటనే అక్కడి దేవత-

సారథ్యంలో ఓ కమిటీని రూపొందించగా వాళ్ళు దాన్ని పట్టి ప్లాటినం సిలిండరలో బంధించి ఎనలైజ్ చేసి రిపోర్ట్ సమర్పించారు. అక్కడ డ్రిల్లింగ్ కొనసాగుతోంది. యిక్కడ నారాయణ్ ఆ రిపోర్ట్ చేతో పుచ్చుకొని కూర్చున్నాడు.

"ఇది అత్యంత ప్రమాద కరమయిన గరళం అనబడే పదార్థం అత్యంత శీతలం కమ్మి మరణావస్థలో వున్నవాళకు మాత్రం సంజీవినిలా పని చేస్తుంది. (ఆరోగ్యవంతుణ్ణి శపీనుని చంపుతుంది) అయితే ఒక్కొక్కప్పుడు రోగికి స్వల్పంగా ఉన్మాద లక్షణాలు కన్పించవచ్చు."

సరిగ్గా ఆ సమయంలోనే హిగిరాజాగారు కొట్టించిన టెలిగ్రాం వచ్చింది. క్షణం ఆలోచించిన నారాయణ్ అశ్వనీ దేవతలను గరళాన్ని వెంటబెట్టుకుని 'గరుడ్' జెట్ విమానంలో హిగి రాజ్యం చేరుకున్నాడు. వెంటనే యీ గరళాన్ని క్షీరంతో నూ మధువుతోనూ కలిపి పూర్తిగా ఎక్కించేశారు పశుపతికి! అతడు నెమ్మదిగా కళ్ళు విప్పి చూశాడు. పార్వతి కళ్ళ నుంచి ఆనంద భాష్పాలు రాలాయి.

హిగిరాజా గారు అశ్వనీ దేవతల వైపు చూశాడు, ఆయోమయంగా వారిట్లా చెప్పారు.

"అలవాటులేని హిమాలయ వాతావరణం వల్ల మీ అల్లుడుగార్కి అతిశీతలం కమ్మింది. అతనికి యిప్పుడే మార్కెట్లోకి వచ్చిన ఈ కొత్త మెడిసిన్ ఎక్కించగా బ్రతికి బయట పడ్డాడు. డోన్ట్‌వర్రీ! మీరేం విచారించకండి."

అప్పుడే అక్కడకు వచ్చిన నారద్ అన్నాడు "స్వామీ! మా క్కూడా యిలాంటి బాధ ఎప్పుడన్నా రావచ్చు! అందులోనూ నేను అనేక లోకాలు తిరుగుతూ వుంటాను. ఒంటరిగాడినితర బోపాయం సెలవియ్యండి"

నారాయణ్ చిర్నవ్వు నవ్వి, "ఇందాక మేము వస్తున్నప్పుడు సిలిండర్ లీక్ అయి యీ గరళంలో కొంత భాగం భూలోకంలో పడిపోయింది. ఆ ప్రాంతాల్లో కొన్ని మొక్కలు మొలుస్తాయి వాటిని కాఫీమొక్క అంటారు. వాటి గింజలో మీకు సరిపోయే ప్రమాణంలో యీ గరళం లభ్యంఅవుతుంది. దాన్ని క్షీరంతోనూ మధువుతోనూ కలిపి సేవించండి. రోజూ ఓ కప్పు తాగి, యీ కథ చెప్పుకొన్న వాళ్లకు ఏలాంటి భయం లేదు" అన్నాడు.

"తథాస్తు" అన్నారు అంతా!

ఆ తర్వాత చాలా వింతలు జరిగాయి. పశుపతిగారు బాగుపడిన సందర్భంలో హిగిరాజాగారు కొత్త సంచెలజిత పెట్టారు. ఆయన అవి మూలకు గిరాటేసి గోడనున్న పులిచర్మంకట్టుకున్నారు 'స్నోలు, పౌడర్లు' పక్కకు తోసేసి విభూతి పూసుకున్నారు. బంగారు పళ్ళెంలో భోజనం పెడితే వద్దని..."

మొత్తానికి కొన్ని ఉన్మాద లక్షణాలంకురించాయని హిగిరాజాగారు గ్రహించి, తెగ విచారించి అల్లుణ్ణి తన దగ్గరే అట్టిపెట్టుకున్నారు శాశ్వతంగా.

ఆ తర్వాత అమృతం దొరికింది. శ్రీమన్నారాయణ్ లక్ష్మీనాథుడై మామగారి రాజ్యం కూడా తానే పాలించడం మొదలు పెట్టాడు అక్కడే ఉండి!

హిగిరాజాగారు నేటికీ తన వాటాకోసం కబురు పెడుతూనే వున్నారు.

* * *

"ఇదేకదా! నువ్వు చెప్పదల్చుకున్న కాఫీ [పి] కథ" అన్నట్టు విక్రమార్కుడు భేతాళుని వైపు చూసి తల పంకించాడు.

భేతాళునికి వెంటనే ఓ ధర్మసందేహం వచ్చింది. "తాను ధర్మ విజితుడా? అధర్మ విజితుడా?"

వెంటనే ఓ దీర్ఘ నిశ్వాసం విడిచి, "రాజా! కథ నువ్వు చెప్పినా, నే చెప్పినా పాఠకులు పెద్ద బాధ పడరు. కానీ ప్రశ్న వేసే హక్కు మాత్రం నీకిస్తే వాళ్ళు నన్ను క్షమించరు ఇంతకూ యిది చెప్పు. నేనీరోజు యీ కథ చెప్పబోతున్నానని నీకెలా తెలుసు? తెలిసి చెప్పకపోయావో ఏం జరుగుతుందో నీకు తెలుసు కదా!" అన్నాడు భేతాళుడు.

వెంటనే విక్రమార్కుడు రికార్డర్‌ను మళ్ళీ సంచిలో వేసికొంటూ – గర్వంగా –

"అసలు సంగతేమిటంటే..." అని ప్రారంభించాడో లేదో భేతాళుడు అమందానందసందోహ కందళితాంత'రంగు'డై,

"రాజా! మౌనభంగము...మౌనభంగము" అంటూ ఈలలా పాడుకొంటూ గెంత బోయాడు.

విక్రమార్కుడు ఓ క్షణం తెల్లబోయినా వెంటనే తమాయించుకొని ఆ హోటల్ దర్వరిల్లేటట్టు నవ్వసాగాడు

ఆ నవ్వుని చూసి కంగారు పడిన బేతాళుడు గెంతటం ఆపి, "ఏం?" అన్నట్టు చూశాడు భృకటివైచి

విక్రమార్కుడు తాపీగా ఓ గ్లాసు 'ఫ్రిజ్' వాటర్ తాగి భేతాళుడితో

"ఇంకెక్కడికి పోతావ్? నువ్వు రోజూ నాకు కథలు వినిపించి పారిపోయి ఎక్కుతావు చూడూ, ఆ చెట్టును భట్రేతో కొట్టించేశాను. ఈపాటికి వేళ్ళతో సహా మొత్తం కూల్చివేయబడి వుంటుంది ఇంక నా వెంట రాక నువ్వు చేసేదేమీ లేదు ఈ హైదరాబాద్‌లో అద్దె కొంపలు కూడా దొరకవు నీకు" అంటూ బిక్క మొగం వేసిన భేతాళుణ్ణి భుజాన వేసుకొని ఒక్క ఉదుటున బిల్లు చెల్లించి బయటకు వచ్చాడు

